ప్రజాశక్తి

శనివారం 14 జనవరి 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా







ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్

పెంచిన రోడ్ టాక్స్‌ను రద్దు చేయాలి

సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్

విజయవాడలో మోటారు కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ : రవాణా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న లారీ, టాక్సీ, టాటా మ్యాజిక్, ఆటో వంటి మోటార్ వాహనాలపై భారీగా పెంచిన రోడ్ టాక్స్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ - సిఐటియు అనుబంధం) ఆధ్వర్యాన శుక్రవారం విజయవాడలో ధర్నా నిర్వహించారు. ఫెడరేషన్ విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో గవర్నర్ పేట అన్నపూర్ణ థియేటర్ వద్ద ముఠా గూడ్స్ ఆటోలతో పెద్దఎత్తున ధర్నా చేశారు. రాణిగారితోట అర్బన్ లారీ మోటార్ వర్కర్స్ సిఐటియు ఆఫీసు

(మిగతా 6లో)

కంచికచర్ల మండలంలో కోడి పందేలకు సిద్ధమవుతున్న బరులు



తగ్గేదేలే

- పోలీసుల హెచ్చరికలు బేఖాతర్
- పలుచోట్ల బరుల ఏర్పాట్లు

ప్రజాశక్తి - కంచికచర్ల, విజయవాడ రూరల్, చల్లపల్లి : ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాల్లో కోడిపందాల నిర్వాహకులు ఏమాత్రం తగ్గేదేలే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. పలుచోట్ల పందేల నిర్వహణకు బరులు సిద్ధం చేస్తున్నారు. పోలీసుల ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. కంచికచర్ల మండలం కీసర, గండేపల్లి గ్రామాల పరిధిలో అధికార పార్టీకి చెందిన ఇద్దరు ప్రజాప్రతినిధి కనుసన్నల్లో కోడిపందేలు, పేకాట, గుండాట, పోట్టేళ్ళ ఇతర జూద క్రీడలకు భారీ ఎత్తున అధునాతన హంగులతో బరులు సిద్ధం చేశారు. జూదక్రీడలకు వచ్చే వారికి కూడా ఏర్పాట్లు చేశారు. 24 గంటలూ విద్యుత్ సౌకర్యం కోసం జనరేటర్లు, లైటింగ్ ఏర్పాటు చేశారు. గండేపల్లి, కీసర సమీపంలో ఏర్పాటు చేసే బరివద్దకు సుమారు రెండు కిల్లోమీటర్ల మేర రహదారిపై ఎలాంటి గుంతలు లేకుండా చదును చేశారు. సంక్రాంతి పండుగ మూడు రోజులు ఆయా గ్రామాల్లో నిర్వహించే కోడి పందేల బరుల వద్ద రాజకీయ ఘర్షణలు చేలరేగే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిటాల, కీసర, గండేపల్లి అత్యంత సమస్యాత్మక గ్రామాలుగా పోలీసు రికార్డులో ఉన్నాయి. గత ఏడాది ఇరుపార్టీల కార్యకర్తలు బాహాబాహీకి దిగి దాడులు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో పాతకక్షలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది

(మిగతా 6లో)

బరులు ధ్వంసం



ప్రజాశక్తి - ఘంటసాల : ఘంటసాల మండలం కొడాలి, పాపవినాశనం, లంకపల్లి గ్రామాల్లో కోడిపందాల నిర్వహణకు అనధికారికంగా ఏర్పాటు చేసిన బరులను, షామియానాలు, ఇతర ఏర్పాట్లను శుక్రవారం రాత్రి ఎస్ఐ కె.శ్రీనివాసు ఆధ్వర్యంలో పోలీసులు ధ్వంసం చేశారు. కోడిపందాలు, పేకాట, జూదాలు నిర్వహించేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలంతా సంప్రదాయ ఆట పాటలు నిర్వహించుకోవాలని సూచించారు.

నేతనల్లో కానరాని సంక్రాంతి

- మూడేళ్లుగా నిలిచిన పండుగ రిబేటు
- వినియోగదారునిపై భారం
- వస్త్రాల అమ్మకాలపై ప్రభావం
- రూ.36 కోట్లకుపైగా పెండింగ్ బకాయిలు



ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

చేనేత వస్త్ర కొనుగోళ్లను ప్రోత్సహించడానికి వినియోగదారులకు ఇచ్చే రిబేటుపై వరుసగా మూడో ఏడాదీ ప్రభుత్వం ఎటువంటి ప్రకటనా చేయలేదు. దీంతో పండగుల సమయంలో చేనేత వస్త్రాల అమ్మకాలపై దీని ప్రభావం పడుతోంది. వివిధ పథకాలకు సంబంధించి సొసైటీలకు అందాల్సిన బకాయిలు గత కొన్నేళ్లుగా ప్రభుత్వం నిలిపివేసింది. ఈనేపథ్యంలో దారం చిక్కు ముళ్లువిప్పి అందమైన వస్త్రాలను నేసే నేతన్నల్లో సం'క్రాంతి' సంతోషం లేకుండా పోయింది.

కృష్ణాజిల్లాలోని 36 చేనేత సొసైటీలపై 6,700 మందికిపైగా ప్రత్యక్షంగానూ, మరో 17 వేల మంది పరోక్షంగానూ ఆధారపడి జీవిస్తున్నారు. మిల్లు వస్త్రాల పోటీని తట్టుకునేందుకు, వస్త్ర వినియోగాన్ని పెంచడానికి చేనేత వస్త్రాలపై ఏడాదిలో 127 రోజులుపాటు వివిధ పండగలకు 30 శాతం రిబేటును గత కొన్నేళ్లుగా ప్రభుత్వాలు ప్రకటిస్తున్నాయి. సొసైటీల ద్వారా వినియోగదారులకు పండుగల సందర్భంలో ఏడాదికి రూ.4.5 కోట్ల వరకు రిబేటు లభించేంది. ప్రస్తుతం రూ.10 కోట్ల విలువైన వస్త్రాలు సొసైటీల్లో నిల్వ ఉన్నాయి. సంక్రాంతికి ప్రభుత్వం రిబేటును పునరుద్ధరించడం ద్వారా సొసైటీల్లోని వస్త్రాలు పెద్దఎత్తున అమ్ముడుపోతాయని నేతన్నలు ఆశించారు. ఈ పండుగకు వినియోగదారులతో పాటు వ్యాపారులు వస్త్రాలను ఎక్కువగా కొనుగోలు చేస్తారు. అయితే ప్రభుత్వం రిబేటుపై ఎటువంటి ప్రకటనా చేయకపోవడంతో చేనేత వస్త్రాలు భారంగా మారాయి. దీంతో సొసైటీల్లో అమ్మకాలు 40శాతం వరకు తగ్గాయని నిర్వాహకులు చెబుతున్నారు.

పేరుకు పోయిన బకాయిలు

చేనేత సొసైటీలను, కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఐదు రకాల నేతన్నల్లో కానరాని సం'క్రాంతి' పథకాలను ప్రవేశపెట్టింది. పండుగల

(మిగతా 6లో)

చేనేత పథకాలు (రూపాయల్లో)	బకాయిలు
పావలావడ్డీ	02,22,23,000
రిబేటు	14,25,68,000
త్రిఫ్టుఫండ్	06,21,63,800
యార్న్ సబ్సిడి	06,96,33,600
మార్కెటింగ్ ఇన్సెంటివ్	06,75,68,000
మొత్తం	**36,41,56,400**

రిబేటును పునరుద్ధరించాలి

గోరు రాజు, ఎపి చేనేత కార్మిక సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి

చేనేత సొసైటీ వస్త్రాల అమ్మకాలు పెంచడానికి ఉపయోగపడుతున్న రిబేటును ప్రభుత్వం మూడేళ్లుగా నిలిపివేసింది. ఈ రిబేటును వెంటనే పునరుద్ధరించాలి. ఇతర పథకాల ద్వారా చేనేత సొసైటీలకు, కార్మికులకు ఇవ్వాల్సిన నిధులను విడుదల చేయాలి.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న
- ముగిసిన ప్రజాసంఘాల ఆటల పోటీలు


విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం


పాల్గొన్న ప్రజలు


ఇంద్రజాల ప్రదర్శన

ప్రజాశక్తి -తిరువూరు : సంక్రాంతి పండగంటే కోడిపందాలకు, పేకాట, జోదానికి దూరంగా ఉంటూ ఇంటిల్లిపాది సాంప్రదాయబద్ధంగా అందరూ కలిసి ఆనందంగా జరుపుకునేదని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య (డివైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), జనవిజ్ఞానవేదిక (జెవివి), అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), ప్రజానాట్యమండలి (పిఎన్ ఎం), సెంట్రల్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు), సుందరయ్య విజ్ఞాన కేంద్రం (ఎస్వికె) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తిరువూరులోని మండల పరిషత్ కార్యాలయం రోడ్డులోని కన్య కా పరమేశ్వరి దేవాలయం స్థలంలో మండల స్థాయిలో ఈ నెల 10,11, తేదీలలో షటిల్ టోర్న మెంట్, 12వ తేదీ రాత్రి పాటలు, డ్యాన్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా రామ న్న హాజరై యువతను చెడు వ్యసనా లకు, జూదాలకు దూరంగా ఉంటూ ఉన్నతస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చు కోవాలన్నారు. చదువుతోపాటు కళా, క్రీడ రంగాలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రతిభను కనబరిచాలని కోరారు. ప్రభు త్వాలు యువతకు క్రీడలను ప్రోత్స హించక పోవటంతో మట్టిలోని మాణి క్యాలకు పాతరవేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అందుకనే డివై ఎఫ్ఐ ప్రజా సంఘాలతో కలిసి ఆటలు, పాటలు పోటీలను నిర్వహిస్తుందని చెప్పారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు ఎం.నాగేంద్ర ప్రసాద్, వంతంగి శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వరరావు, కడిమి పాపారా వు, చెరుకు సత్యనారాయణ, ఆకుల రవి, కూరపాటి వెంకటరత్నం, చప్పిడి సురేష్, రెబ్బ నాగమల్లేశ్వరరావు, సాంబారు వెంక టేశ్వర్లు, పి.తులసీరాణి, ఎం.నాగమణి పాల్గొన్నారు.

అలరించిన పోటీలు : యువతీ, యువకులు, చిన్నారులు తమ కళా, క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు, ఎస్వికె కన్వీనర్ కడిమి పాపారావు ప్రదర్శించిన ఇంద్రజాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈసందర్భంగా పోటీలలో గెలుపొందిన వారికి షీల్డ్, సర్టిఫికెట్లను జి.రామన్న, సెక్టార్-1 ఎస్ఐ దుర్గాప్రసాద్, గుళ్లపల్లి పౌండేషన్ నిర్వాహకులు గుళ్లపల్లి వెంక టరత్నం చేతుల మీదుగా అందజేశా రు.

కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి -కంచికచర్ల : కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా వీరులపాడు మండలం అల్లూరు గ్రామానికి చెందిన కోటేరు మల్లేశ్వరి, వైస్ ఛైర్మన్ గా కంచికచర్ల కు చెందిన మాడుగుల శంకరరావు ఇతర పాలక వర్గ సభ్యులు శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డు లో ప్రమాణ స్వీకారం చేశారు. నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మార్కెట్ యార్డు కార్యదర్శి కె శ్రీనివాసరావు ఛైర్మన్, వైస్ ఛైర్మన్,ఇతర పాలక వర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఛైర్మన్ ఛాంబర్ లో ఛైర్మన్ కోటేరు మల్లేశ్వరి ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీరులపాడు ఎంపిపి కోటేరు శ్రీ లక్ష్మీ, కంచికచర్ల వైస్ ఎంపిపి లు వెలగలేటి మాధవి, బండి మల్లిఖార్జున్ రావు, కంచికచర్ల, వీరులపాడు జడ్పీటీసీలు వేల్పుల ప్రశాంతి, ఆమర్లపూడి కీర్తి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

గంటా నాంచారయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-వత్సవాయి : ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసిన వ్యక్తి ప్రజల హృదయాల్లో స్థిర స్థాయిగా నిలిచిపోతారని జగ్గయ్యపేట సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమోజు నాగమణి అన్నారు,. మండలంలోని మక్కపేట గ్రామంలో కీర్తిశేషులు, మాజీ తొలి ఎంపీపీ గంటా నాంచారయ్య రెండో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సీనియర్ సిపిఎం పార్టీ సభ్యులు కోసూరి కష్ణ పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం పార్టీ సభ్యులు, గ్రామస్తులు ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం నాగమణి మాట్లాడుతూ ఎంపీపీగా ఉన్న హయాంలో ఆయన మండల అభివద్ధికి కషి చేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు గుర్తించి ప్రతి ఒక్కరు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, దంతాల వెంకటేశ్వర్లు, లింగారావు, లక్ష్మీనారాయణ కంచర్ల కొండయ్య, కోటా కష్ణ, గంగుల వెంకటేశ్వర్లు, బి రాము, కెవిపిఎస్ జిల్లా నాయకులు జజ్జవరపు వెంకటరావు, మార్క పూడి స్వామి పాల్గొన్నారు

రెడ్డియ్య సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి-నందిగామ : మాజీ ఎంపి కెపి రెడ్డియ్య బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కషి చేశారని జాతీయ స్థాయిలో చేసిన సేవలు చిరస్మరణీయ మని గొర్రెల మేకల సంఘం నాయకులు దుద్దుకూరి వెంకటకష్ణారావు పేర్కొన్నారు. మాజీ ఎంపి కెపి రెడ్డియ్య భౌతికకాయంకు గొర్రెల మేకల సంఘం అధ్యక్షులు దుద్దుకూరి కష్ణ నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుద్దుకూరి కష్ణ మాట్లాడుతూ అఖిల భారత యాదవ సంఘం జాతీయ అధ్యక్షులు గా దేశ వ్యాప్తంగా బడుగుబలహీన వర్గాల అభివద్ధికి కషి చేశారని తెలిపారు.

వ్యవసాయ మోటార్లు చోరీ

ప్రజాశక్తి-వత్సవాయి : ఎన్ఎస్పి కాలువపై పంటల సాగు కోసం ఏర్పాటు చేసుకున్న మోటర్లు దొంగలించిన సంఘటన మండలంలోని గోపినేనిపాలెం గ్రామ పరిధిలో చోటు చేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన మెగా వత్తు భాస్కర్, భూక్య రాజేంద్రప్రసాద్, కాకాని శ్రీను, మురళి, గురజాల శరత్, వ్యవసాయ మోటర్లు దొంగలించారు. దీంతో ఉదయం వెళ్లి కాలువలు మీద చూడగా మోటర్లు దొంగలు దొంగలించినట్లు గుర్తించారు. శుక్రవారం వత్సవాయి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వత్సవాయి ఎస్ఐ అభిమన్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిత్యావసర వస్తువుల వితరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : సంక్రాంతి పండుగను సందర్భంగా వాసవి కపుల్స్ క్లబ్ జగ్గయ్యపేట ఆధ్వర్యంలో నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన గెల్లి సుమన్, గెల్లి నాగిని దంపతులకు ఒక నెలకు సరిపడా 4వేలు విలువగల నిత్యవసర సరుకులను చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తాడేపల్లి సోమేశ్వర రావు చేతుల మీదుగా అందజేశారు. వాసవి కపుల్స్ ప్రెసిడెంట్ గోనుగుంట్ల ధనంజయ, సెక్రటరీ పెనుమూడి ఎంఎన్ వి సత్యనారాయణ, ట్రెజరర్ కొత్త రమేష్ కుమార్ జోన బోయిన అర్జున్ జగ్గయ్యపేట బ్లడ్ డోనర్స్ వారి ఆర్థిక సహాయంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ వైస్ ప్రెసిడెంట్ కొత్త పురుషోత్తం, రీజన్ ఛైర్మన్ కొత్త కష్ణారావు, ఆర్ఎస్ కర్లపాటి కొండా, డిస్ట్రిక్ ప్రోగ్రాం ఆఫీసర్ చిన్నం సీతారామయ్య ప్రసాద్, వాసవి కపుల్స్ అధ్యక్షుడు కాకరపర్తి సోమేశ్వరరావు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : గ్రామీణ ప్రాంతాల లోనే క్రీడా ఆణిముత్యాలు ఉంటాయని, వారిని మరింత ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని ఎన్టిఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డిఎస్ఎ) చీఫ్ కోచ్ ఎస్ఎ అజీజ్ చెప్పారు. రాష్ట్రంలో క్రీడాకారులకు ఏమాత్రం కొదవలేదని, వారికి తగిన సౌకర్యాలు కల్పిస్తే జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయంగా రాణిస్తారన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్వచ్ఛంద సంస్థలకు మద్దతుగా ఇవిఇ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించే జిల్లాస్థాయి అవుట్ డోర్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో చీఫ్ కోచ్ అజీజ్ శుక్రవారం ప్రారంభించారు. జూనియర్, సీనియర్ విభాగాలలో సుమారు 50 జట్లు పోటీలలో పాల్గొంటున్నాయి. అనంతరం చీఫ్ కోచ్ అజీజ్ మాట్లాడుతూ క్రీడలలో రాణిస్తే ఉన్నత చదువులతోపాటు ఉద్యోగాలలోనూ ప్రత్యేకంగా రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు తాడేపల్లి సర్పంచ్ ఉయ్యూరు గోపాలరావు, సుపీరియర్ ఫాదర్ జేమ్స్ మైకేల్, కప్పగంతుల రామకృష్ణ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ జలకళ ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో వైయస్సార్ జలకళ పథకం కింద 22 మంది రైతులకి గాను 19 మంది రైతులకి బోర్ పాయింట్ లు పెట్టారు. ప్రస్తుతానికి 8 మందికి రైతులకి మంజూరైన బోర్లను బోర్ డ్రిల్లింగ్ చేశారు. బోర్ పాయింట్లను గ్రామ సర్పంచ్ గుడార్ పేరయ్య, మాజీ జెడ్పిటిసి చల్లా దుర్గా వైకుంఠరావు ప్రారంభించారు. తూమాటి గోవిందరావు, ఉపసర్పంచ్ గుగులోతు భోజ్యా, గుగులోతు బుజ్జి, ఫిల్డ్ అసిస్టెంట్ గుగులోతు నాగరాజు, పాల్గొన్నారు.

గాడిపర్తి శివకృష్ణకు నివాళి

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ నగర పంచాయితీ 19వ వార్డు హనుమంతుపాలెం గ్రామానికి చెందిన గాడిపర్తి వెంకటనారాయణ కుమారుడు శివకృష్ణ ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. శుక్రవారం టిడిపి నాయకులు కొండూరు వెంకట్రావు,గాడిపర్తి రామకృష్ణ, బుచ్చిబాబు, మల్లా వెంకటేశ్వరరావు పాల్గొని నివాళులర్పించారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1995-1998లో బిఎ అభ్యసించిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం శుక్రవారం కళాశాలలో జరిగింది. 25 సంవత్సరాల తరువాత జరిగిన ఈ కలయికలో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈసందర్భంగా ఆనాటి చదువు చెప్పిన గురువులైన వై.నరసింహారావు, ధనసుందర రావు, పి. రంగారావు శాలువాల, మేమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన కె.చంద్రశేఖర్, ఎస్.మట్టంరాజు, ఎల్. గోపి, కె.నాగరాజు, కె.జగన్, ఎం.నాగే శ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ పాత అనుభూతులను, అనుభవాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈ పాఠశాలకు 30 వేల రూపాయలతో ఎన్ఎస్, పిఎస్ ల్యాబ్ సంబంధించిన వస్తువుల కోసం వితరణగా అందజేశారు. అలాగే పాఠశాల అభివద్ధి కోసం తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు.

సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి


వీరులపాడు మండలం అల్లూరులో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం అల్లూరు గ్రామంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కోటేరు మల్లేశ్వరి, మాజీ గ్రామ సర్పంచ్ కోటేరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామస్థాయిలో ముగ్గుల పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని, ఈ సంస్కతిని గౌరవించుకోవటం అందరిపై ఉంద న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ముగ్గులు పోటీలు నిర్వహించటం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో సుమారు 300 మంది మహిళలు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతగా నందిగామ పట్టణానికి చెందిన బొమ్మ రెడ్డి స్వర్ణలత వ్యవహరించారు.

సందడి చేసిన సినీనటులు, గాయకులు : సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా ఏర్పాటుచేసిన ముగ్గులు పోటీలకు సినిమా నటీమణులు ఉదయభాను, మహర్షి చిత్రం హీరోయిన్ దివి, గాయకులు అను, సుప్రియ, నాగరాజు ఆల పించిన గీతాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఆకట్టుకున్న కోలాట బందం, డ్యాన్సులు : అల్లూరు గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ప్రత్యేక ఆకర్షణీయంగా కష్ణాజిల్లా ఈడర గ్రామానికి చెందిన దాసరి మాణిక్యాలరావు కోలాట బందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే చిన్నారులు పాటలకు సందడి చేస్తూ డాన్సులు వేశారు. ముగ్గులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలకు కంచికచర్ల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కోటేరు మల్లేశ్వరి, మాజీ గ్రామ సర్పంచ్ కోటేరు సూర్యనారాయణ రెడ్డి సొంత నిధులతో మొదటి బహుమతి బి కవిత (ఫ్రిడ్జ్) రెండో బహుమతి వి దీపిక (వాషింగ్ మిషన్) మూడో బహుమతి ఎం నాగజ్యోతి (గ్రైండర్) మరో ముగ్గురు మహిళలకు కన్సోలేషన్ మిక్సీ లు అందజేశారు. ఈ ముగ్గులు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేశారు.

సాంప్రదాయ క్రీడలు నిర్వహించటం అభినందనీయం. : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి -కంచికచర్ల : తెలుగు ప్రజల అత్యంత వైభంగా జరుపుకునే సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో సంప్రదాయ క్రీడలు నిర్వహించటం అభి నందనీయమని శాసన మండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని గండేపల్లి గ్రామంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పరిటాల రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొట్టేళ్ల పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజలు అందరూ సుఖసంతోషాలు, ఐశ్వర్యంతో వర్ధిల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్త శ్రీను, పూల రాంబాబు, పరిటాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి వత్సవాయి :** క్రీడలు శారీరక, మానసిక వల్లాశానికి దోహదపడతాయని సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు, న్యాయవాది కే శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పోలంపల్లి గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, మహిళా సంఘాలు, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పర్వదిన సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు నిర్వహించటం మంచి పరిణామ మనీ అన్నారు. క్రీడలు వల్ల పోటీ తత్వం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మండెపూడి చంద్రశేఖర్, సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, కంచర్ల కొండయ్య, రాయల వెంకటి, మల్లికార్జున్ రావు, పెంటి కోటేశ్వరావు, బి రాము, పాటేపల్లి వెంకటేశ్వరరావు, పి ఈ టి మార్క్‌పూడి బాబురావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి -విజయవాడ రూరల్ :** ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా గొల్లపూడిలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం జరిగాయి. ముగ్గుల పోటీలకు మాజీ మంత్రి దేవినేని ఉమా దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గొల్లపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నర్రా వాసు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోర్టుకు పర్యావరణ అనుమతి రావడం శుభసూచికం : పేర్ని

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం పోర్టుకు కేంద్రం నుంచి పర్యావరణ అనుమతి లభించడం జిల్లా వాసులకు నిజమైన సంక్రాంతి పండుగ వాతావరణం ముందుగానే ప్రారంభమైందని, ఇది ఒక గొప్ప శుభ సూచకం అని మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన నిపుణుల అంచనా కమిటీ సమావేశంలో మచిలీపట్నం పోర్టుకు సంబంధించిన అన్ని పర్యావరణ అనుమతులు లభించినట్లు ఎమ్మెల్యే పేర్ని నాని తెలిపారు. నిర్మాణ పనులు మొదలైన 30 నెలల్లోనే బందరు పోర్టు సిద్ధం చేస్తామని మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని తెలిపారు. ఫిబ్రవరి నెలాఖరు లేదా మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా పోర్టు పనుల ప్రారంభానికి శంకుస్థాపన జరుగుతుందని అన్నారు. విజయవాడ - మచిలీపట్నం ప్రధాన రహదారిని 6 లైన్ల రహదారిగా ఆధునీకరణ ప్రభుత్వం చేయనుందని ఆయన తెలిపారు. బందరు పోర్టు నిర్మాణానికి 5,253.88 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నట్లు, ఇందులో 75 శాతం బ్యాంకు రుణం, 25 శాతం ప్రభుత్వం సొంతంగా ఖర్చు చేస్తోందన్నారు.



సాహితీ స్రవంతి నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాశక్తి-గుడివాడ : సాహితీ స్రవంతి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక వీరపనేని మురళీధర్‌రావు మీటింగ్ హాల్‌లో సాహితీ స్రవంతి కమీటిని ఎన్నుకున్నారు. సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు కె.మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యక్షా, కార్యదర్శులుగా ఎల్.సురేంద్ర, జి.మాల్యాద్రి ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా కె.గాంధీబాబు, డి.ఎ బోసు, సహాయ కార్యదర్శిగా ఎస్.శ్రీకుమార్, కమిటీ సభ్యులుగా కె.టి గుప్తా, ఎ.వెంకటేశ్వరరావు, టి లక్ష్మణరావు, పి.రజిని, బి.కేశవ, బి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వెరిఫికేషన్ సర్టిఫికెట్ సమర్పించాలి

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ ఖజానా కార్యాలయ పరిధిలో ఉన్న 3500 రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఫిబ్రవరి నెలాఖరులోగా జీవన్ ప్రమాణ సైట్ ద్వారా అందజేయాలని సహాయ ఖజానా అధికారి కె.రాబర్ట్ మోహన్‌సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గుడివాడ ట్రెజరీ కార్యాలయంలో ప్రస్తుతం వార్షిక వెరిఫికేషన్ సర్టిఫికెట్ సమర్పించడానికి సౌకర్యవంతమైన ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా అనారోగ్యంతో ఉండి బయటకు రాలేని పరిస్థితిలో ఉంటే మా ఖజానా సిబ్బంది వారి ఇంటికి పంపి ఆన్‌లైన్‌లో వార్షిక వెరిఫికేషన్ సర్టిఫికెట్ స్వీకరిస్తారన్నారు.

కానిస్టేబుల్ మోడల్ పరీక్షల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఈనెల 18న పోలీస్ కానిస్టేబుల్ మోడల్ పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని డివైఎఫ్ఐ కష్ణాజిల్లా కన్వీనర్ బాజీ బాబు తెల్లాకుల అన్నారు. ఈనెల గురువారం ఉయ్యూరులోని నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకిరామయ్య గార్ల విజ్ఞాన కేంద్రంలో 18న నిర్వహించే పోలీస్ కానిస్టేబుల్ మోడల్ పరీక్ష పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం బాజీబాబు మాట్లాడుతూ డివైఎఫ్ఐ సుదీర్ఘ పోరాటం ఫలితంగా 2022 రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ కానిస్టేబుల్ 6100, ఎస్సై 411 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఈనెల 22న ప్రిలిమ్స్ పరీక్షలు రాస్తున్న నిరుద్యోగులకు ఈ మోడల్ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని ఉద్దేశంతో లిప్రముఖ విద్యావేత్త ఎమ్మెల్సీ కె. యస్. లక్ష్మణరావులి పరివేక్షణలో వారి బందం ఆధ్వర్యంలో ప్రశ్నాపత్రం సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అభ్యర్థులకు పరీక్షలు పట్ల వారికి భయాందోళన లేకుండా, పరీక్ష పత్రం పట్ల అవగాహన కోసమే ఈ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నమని తెలిపారు. మద్యాహ్నం 2గం నుంచి 5గంటల వరకూ పరీక్ష నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9912443367, 9908153367 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

పెంచిన రోడ్ టాక్స్ తగ్గించాలని సిఐటియు నిరసన

ప్రజాశక్తి-చల్లపల్లి : రవాణా రంగంపై ఆధారపడిన ఆటో, లారీ, టాక్సీల వారిపై విపరీతంగా పన్నులు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అన్ని టాక్సులు తగ్గించాలని సిఐటియు మండల శాఖ కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటరులో టాక్సీ, ఆటో, రిక్షా కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ జీఓ నెంబర్ 21, జీఓ నెంబర్ ఒకటి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన ఉద్యమించే ప్రతిపక్ష పార్టీలను అణచివేస్తూ జీఓ ఇవ్వటం దుర్మార్గ చర్య అన్నారు తొలుతగా సిఐటియు పతాకాన్ని రిక్షా కార్మికుడు ఎస్ భజన ఆవిష్కరించారు. అనంతరం కార్మికుల వ్యతిరేకంగా ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రతులను దగ్ధం చేశారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు

మూడో రోజుకు ఎడ్ల బండలాగుడు ప్రదర్శనలు

ప్రజాశక్తి-గుడివాడ : ఎన్టీఆర్ టు వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కొడాలి నాని, కొడాలి చిన్ని సోదరుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనలు శుక్రవారం మూడవరోజుకు చేరుకున్నాయి. స్థానిక కే కన్వెన్షన్ హాల్ ప్రాంగణంలో పశు పోషకులకు పలువురు వైసిపి నాయకులు జ్ఞాపికలను అందించారు. ఎంపీపీ వెయ్యల ఆదాం, వైసీపీ రూరల్ అధ్యక్షుడు మట్ట జాన్‌విక్టర్, నాయకులు వెంపటి సైమన్, జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వైసిపి నేతలు, రైతులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : పెనమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989- 90 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులంతా కలిసి శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరుపుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన విద్యార్థులంతా ఏకతాటిపైకి వచ్చి తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ముందుగా సన్మానించుకున్నారు. ఎవరెవరు ఏ ఏ వత్తుల్లో ఉన్నది, కుటుంబ యోగక్షేమాలను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆప్యాయతగా పలకరింపులు జరుపుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ తమ బాల్యంలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-గుడివాడ : కుల మత రాజకీయాలకు అతీతంగా గుడివాడ అభివద్ధి ధ్యేయంగా వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జరుగుతుందని వెనిగండ్ల రాము అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక వికెఆర్& వీఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాలలో వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లోని విజేతలకు వెనిగండ్ల రాము బహుమతులు అందించారు. తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యం, వెనిగండ్ల ఫౌండేషన్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

మున్సిపల్, సచివాలయ సిబ్బందికి యోగా శిక్షణ

ప్రజాశక్తి-గుడివాడ : స్వామి వివేకానంద జయంతిని పరిష్కరించుకొని ధ్యాన యోగ సాధకుల మిత్రమండలి, ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ సచివాలయ సిబ్బందికి శుక్రవారం స్థానిక కైకాల సత్యనారాయణ పురపాలక కళామందిరంలో ఉచిత యోగ శిక్షణ తరగతులు నిర్వహించారు. యోగ శిక్షకులు ఉమా, రఘు, అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, యోగ శిక్షకులు చందన లీలశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా విఆర్‌కెఎం పాఠశాల స్వర్ణోత్సవం

ప్రజాశక్తి-ఉయ్యూరు : వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ పాఠశాల 50 వ సంతాల స్వర్ణోత్సవ వేడుక శుక్రవారం పూర్వ విద్యార్థులు అనందోత్సాహాలతో జరుపుకున్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులందరు కలసి వెలగపూడి రామకష్ణ మెమోరియల్ స్కూల్ అలూమ్మిని అసోసియేషన్ గా ఏర్పడి పాఠశాల సర్ణోత్సవ వేడుక అత్యంత వైభవంగా నిర్వహించారు. దేశ, విదేశా ల్లో పలు ప్రాంతాల్లో ఉంటున్న పాఠశాల ప్రారంభం నుంచి నేటివరకు పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు సహాయ సహకారాలతో వేడుక నిర్వహించుకున్నారు. అందరు కలసి ఆనందంతో పాతస్మతులు జ్ఞప్తికి తెచ్చుకుని ఉల్లాసంగా గడిపారు. కేసీపీ షుగర్స్ అండ్ ఐసీసీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వెలగపూడి ఇర్మ్ గార్డ్ తరపున సీనియర్ జీఎం ఫ్లోరెన్స్ ముఖ్య అతిథిగా హాజరై ఆమె పంపిన సందేశాన్ని వినిపించారు. జిల్లా పారిశ్రామికాభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి వెలగపూడి రామకృష్ణ చేసిన సేవలు ఈ సందర్భంగా గుర్తుచేశారు. అసోసియేషన్ తరపున పూర్వ విద్యార్థి వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం ఫ్లోరెన్స్ అందజేశారు. పాఠశాల, కేసీపీతో తనకున్న సంబంధాన్ని కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ యార్లగడ్డ వెంకట్రావు తెలిచేశారు. పాఠశాల హెచ్ఎం వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వై. సీతా రామదాస్, కార్యదర్శి సంపత్ కుమార్, బాలసుబ్రమణ్యం, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం చెక్కు అందజేస్తున్న ఫ్లోరెన్స్

బందరు పోర్టు నిర్మాణానికి తొలగిన ఆటంకాలు : ఎంపి బాలశౌరి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : బందర్ పోర్ట్ నిర్మాణానికి ఎటువంటి ఆటంకాలు లేవని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి ఒక ప్రకటనలో తెలిపారు. ఢిల్లీలో శుక్రవారం ఎక్స్పర్ట్స్ అప్రైసల్ కమిటీ (ఈఏసి) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బందరు పోర్ట్ నిర్మాణానికి సంబంధించి పర్యావరణ అనుమతులు అన్నీ మంజూరు చేసినట్లు కేంద్రమంత్రి భుపేందర్ సింగ్ వెల్లడించారని ఎంపి అన్నారు. దీంతో పోర్టు నిర్మాణానికి ఎటువంటి ఆటంకాలు ఉండవన్నారు. త్వరలో ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. బందర్ ప్రజల చిరకాల వాంఛ నెరవేరే రోజు వచ్చిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సంబంధిత మంత్రి భూపెందార్ సింగ్ లకు కతజ్ఞతలు వ్యక్తం చేశారు.

కురుమద్దాలి మాజీ ఉపసర్పంచ్ మృతి

ప్రజాశక్తి-పెదపారుపూడి : పామర్రు మండలం కురుమద్దాలి గ్రామ పంచాయితీ మాజీ ఉపసర్పంచ్ రాజుల పాటి ఇమామ్ (94) గుండెపోటుతో మృతి చెందారు. ఇమామ్ సిపిఎం పార్టీ మాజీ సభ్యులు. 1970-80 మధ్యకాలంలో పంచాయతీ ఉప సర్పంచ్ గా సేవలు అందించారు. ఆయన గ్రామ అభివద్ధి కోసం, పార్టీ కొరకు ఎనలేని సేవలు అందించారు. ఆయన భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు పిన్నమనేని హాస్పిటల్‌కు అందజేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. ఆయన భార్య 2004లోనే మృతిచెందారు. ఆయన బౌతిక కాయానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పిన్నమనేని మురళీకష్ణ, పామర్రు సిపిఎంనాయకులు ఓ గంగాధర్ ప్రసాద్, చాట్ల రాంబాబు, చాట్ల శ్రీనివాసరావు, వత్తి సంఘాల నాయకులు కాటూరు నాగభూషణం, సిఐటియు మండల అధ్యక్షులు ఐ రాజు, వేము పెదబాబు, జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ సురేష్ చంద్రారెడ్డి, కెవిపిఎస్ నాయకులు ముళ్ళపూడి విల్సన్, యార్లగడ్డ శ్రీనివాసరావు, డి రఘునందన్ రావు, తదితరులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



కిట్లు, మాస్కులు పంపిణీ

ప్రజాశక్తి-మోపిదేవి : రెడ్ క్రాస్ కృష్ణాజిల్లా శాఖ సేవలు ప్రశంసనీయం అని మోపిదేవి గ్రామ సర్పంచ్ నందిగం మేరీరాణి అన్నారు. రెడ్ క్రాస్ కృష్ణాజిల్లా శాఖ సహకారంతో మోపిదేవి రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మోపిదేవి గ్రామ పంచాయతీలో శుక్రవారం 12 మంది పారిశుధ్య కార్మికులకు హైజినిక్ కిట్స్, మాస్కులు అందచేశారు. పెదకల్లేపల్లి వీఆర్వో, రెడ్ క్రాస్ సభ్యులు రమణ సహాయంతో స్వెటర్లు అందచేశారు. సర్పంచ్ మేరీరాణి, ఉప సర్పంచ్ కోనేరు సుందర్ సింగ్, పంచాయతీ ఈఓ త్రిపుర సుందరి చేతులమీదుగా పారిశుధ్య కార్మికులకు అందచేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోపిదేవి సబ్ బ్రాంచ్ ప్రతినిధులు అనునిత్యం ప్రజల సేవలో, సమాజ సేవలో భాగస్వాములు కావటం అభినందనీయం అని అన్నారు. రెడ్ క్రాస్ మోపిదేవి శాఖ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, ఉపాధ్యక్షులు రిమ్మనపూడి సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ కందుల సీతారామయ్య పాల్గొన్నారు.

17న మినీ జాబ్‌మేళా

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్ష్ఛేంజి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 17 ఉయ్యూరులో మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు శుక్రవారం ఓప్రకటనలో తెలిపారు. ఉయ్యూరు బస్ డిపో సమీపంలోని శ్రీలంక కాలనీలో గల నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ట్రైనింగ్ సెంటర్‌లె ఉదయం 10గంటల నుంచి ప్రారంభమయ్యే జాబేళాలో పలు కంపెనీల వారు పాల్గొంటారని పేర్కొన్నారు.

మట్టి ఖర్చులకు సాయం అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని పాగోలు శివారు మేకావారిపాలెం గ్రామస్థుడు పులి శ్రీను(42)గురువారం అకస్మాత్తుగా మరణించారు. వైఎస్‌ఆర్ భీమా తరపున మట్టి ఖర్చులకు పది వేల రూపాయలు మతుని కుటుంబ సభ్యులకు పాగోలు గ్రామ సర్పంచి తోట శ్రీనివాసరావు అందించారు.

భవానీద్వీపంలో సంక్రాంతి సందడి



ప్రజాశక్తి-భవానీపురం: సంక్రాంతి సంబరాలతో భవానీ ద్వీపం రెండో రోజూ సందడిగా మారింది. సాంస్కృతిక కార్యక్రమాలు, వైజ్ఞానిక ప్రదర్శనలు అలరిస్తున్నాయి. ద్వీపాన్ని సందర్శించడానికి వచ్చే ప్రజలకు సన్నాయి మేళం, హరిదాసులు, పిట్టల దొర, గంగిరెద్దు బసవన్నలు స్వాగతం పలుకుతున్నారు. వీటితో పాటు భోగి మంటలు, బొమ్మల కొలువు, సోది, చిలక జోస్యం, జానపద నత్యాలు, బుర్ర కథ, హరికథ కళాకతులు తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా ఏర్పాటు చేశారు. బెరం పార్కు నుండి భవానీ ఐలాండ్‌లోకి బోటు షికారుకు టిక్కెట్ ధర పెద్దలకు రూ. 300, పిల్లలకు రూ.150 వసూలు చేస్తున్నారు. దీంతో బోటింగ్, భవాని ఐలాండ్ ప్రవేశం, పోటీలలో ఉచిత ప్రవేశం, సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయ స్టాల్స్, అద్దాల మహల్, మేజ్ గార్డెన్, రోబోటిక్ పార్క్‌కి ఉచిత ప్రవేశం కల్పించారు. 14వ తేదీ భోగి నాడు సినీనటి ఆమని, సంక్రాంతి పండుగ 15వ తేదీన ఇంద్రజ భవాని ఐలాండ్‌లో సందడి చేయనున్నారు.

సచివాలయ వ్యవస్థతో జవాబుదారీతనం : మల్లాది

ప్రజాశక్తి-విజయవాడ: సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకత, అధికారులలో జవాబుదారీతనం పెరిగిందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. శుక్రవారం 25వ డివిజన్ 96 వ వార్డు సచివాలయ పరిధిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బంకా శకుంతలదేవి భాస్కర్,



అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. అన్నదాన సమాజం రోడ్డు, కరెంట్ ఆఫీస్ రోడ్డు, సంజీవయ్య కాలనీ, కాల్వగట్టు వీధులలో విస్తతంగా పర్యటించారు. ఘాట్లో మైనర్ మరమ్మతులు నిర్వహించి.. ఫెన్సింగ్ ఏర్పాటు చేయవలసిందిగా ఇంజనీరింగ్ విభాగానికి తెలిపారు. కమ్యూనిటీ టాయిలెట్లను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వీఎంసీ సిబ్బందికి సూచించారు. అలాగే రేవు వెంబడి పేరుకున్న గుర్రపుడెక్కను తొలగించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని, తమ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మల్లాది విష్ణు అన్నారు. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, డీఈ రామకష్ణ, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, సిడిఓ జగదీశ్వరి, నాయకులు బంకా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు సన్మానం

ప్రజాశక్తి-విజయవాడ: జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన 16 మంది ఉత్తమ పారిశుధ్య కార్మికులను శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు ఆయన నివాస గార్డెన్‌లో ఘనంగా సన్మానించి, రూ.వెయ్యి చొప్పున వ్యక్తిగత పారితోషికం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామం అభివృద్ధి చెందాలంటే తొలి అడుగు పారిశుధ్య కార్మికులతోనే పడుతుందన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం, పరిశుభ్రత పారిశుధ్య కార్మికులదేనన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఒక్కొక్క పారిశుధ్య కార్మికునికి అరిసెలు, చెక్కలు, యాపిల్, కమలపండ్లు, సబ్బులు, కొబ్బరినూనె, పౌడర్, గ్లౌజులు, టవల్స్‌తో కూడిన కిట్‌తో పాటు రూ.వెయ్యి వ్యక్తిగత నగదు పారితోషికాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి జె సునీత పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లుల చెల్లింపునకు అవకాశం

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 14 నుంచి 16 వరకు సెలవు దినాలు అయినప్పటికీ విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు పని చేస్తాయని ఎపిసిపిడిసిఎల్ ఎస్ఇ ఎ మురళీమోహన్ తెలిపారు. ఈమేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...సెలవు రోజులనయిప్పటికీ విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలల్లో యధావిధిగానే విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చునని అన్నారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని ఎస్ఇ కోరారు.

శ్రీవెంకమ్మ పేరంటాలమ్మ జాతర ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడరూరల్: రామవరప్పాడు శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ ఆలయంలో సంక్రాంతి జాతర తిరునాళ్ల శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. కోవిడ్ నిబంధనలు ఆచరిస్తూ ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లను ఆలయ అధికారులు పూర్తి చేశారు. పక్క రాష్ట్రాల నుంచి



ఉత్సవాలకు హాజ రయ్యే భక్తులను దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు, మొక్కుబడులు, తాగునీరు వంటి సౌకర్యాలను కల్పించారు. ఆలయం మొత్తం విద్యుత్ దీపాలు, ఆలంక రణతో ముస్తాబు చేశారు. ఉత్సవాలు ఈ నెల 18 వరకు నిరాటంకంగా జరగనున్నాయి. 20న ఆలయంలో ఉత్సవాల ముగింపు సందర్భంగా అన్న దానం కూడా చేయనున్నట్లు చైర్మన్ భాను, ఇ ఓ. లోకేశ్వరి లు తెలిపారు.

తిరుగు ప్రయాణానికి అదనపు బస్సులు

ప్రజాశక్తి-విజయవాడ: మకర సంక్రాంతి పండుగ తరువాత ఈ నెల 17నుంచి విజయవాడ, జోన్-2 నుంచి హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు బయలుదేరు ప్రయాణికుల సదుపాయం కోసం అదనపుసర్వీసులను ఏర్పాటు చేసినట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇడి) జి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈమేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదలచేస్తూ...ప్రయాణికులకు కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తూర్పు గోదావరి జిల్లాకు 70, పశ్చిమ గోదావరి జిల్లాకు 90, కాకినాడ జిల్లాకు 50, కోనసీమ (అమలాపురం) జిల్లాకు 75, ఏలూరు జిల్లాకు 110, కృష్ణా (మచిలీపట్నం)జిల్లాకు 90, ఎన్‌టిఆర్ (విజయవాడ)జిల్లాకు 130 బస్సులను నడపటానికి ఏర్పాట్లు చేసినట్లు ఇడి వెంకటేశ్వరరావు తెలిపారు.

సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-విజయవాడ: నగర ప్రజలకు సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజ, ఎపిఐడిసి చైర్మన్, కార్పొరేటర్ బండినాగేంద్ర పుణ్యశీల సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నాట ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలను ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

కెఎఫ్‌సి నుండి చిజ్జా

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: కెఎఫ్‌సి ఆధ్వర్యంలో సరికొత్తగా రుచికరమైన చిజ్జాను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు కెఎఫ్‌సి రెస్టారెంట్ ప్రతినిధి రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. చికెన్, చీజ్‌ను కలిపి తయారుచేసిన చిజ్జా ప్రతిఒక్కరినీ నోరూరిస్తుందన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి తదితరులు

పార్కు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 35వ డివిజన్ పూర్ణానందపేటలో నూతనంగా నిర్మించబోతున్న పార్కుకు ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ పార్కులో వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేసి ప్రజలకు త్వరలో అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, 35వ డివిజన్ కార్పొరేటర్ బలసాని మన్నెమ్మ, బలసాని కిరణ్, పోలిమెట్ల శరత్ పాల్గొన్నారు.

476 మందికి ఇళ్లపట్టాలు పంపిణీ

స్థానిక 46వ డివిజన్‌లోని సయ్యద్ అప్పలస్వామి కాలేజ్‌లో శుక్రవారం 476 మందికి ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ఇళ్లపట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతిలో పది వేల మందికి హామీపత్రాలు ఇస్తే కోర్టులో కేసు కారణంగా ఆగిందన్నారు. ఈ రాష్ట్రం బాగుపడాలంటే సైకిల్ పోవాలి, గ్లాస్ పగిలిపోవాలన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్సిటీ: ఇటీవల కృష్ణానదిలో ఈతకు వెళ్లి మృతిచెందిన పటమట దర్శిపేటకు చెందిన ఐదుగురు యువకులకు చెందిన కుటుంబాలకు మూడు లక్షల చొప్పున ప్రభుత్వం తరపున చెక్కులను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఒక్కో కుటుంబానికి మూడు లక్షల ఆర్థిక సహాయం అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, తహశీల్దార్ వెంకటరామయ్య, స్థానిక కార్పొరేటర్ చింత సాంబయ్య పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో తెలంగాణ మంత్రి

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మను తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, పర్యాటక, యువజన శాఖ మంత్రి వి.శ్రీనివాసగౌడ్ కుటుంబ సభ్యులు శుక్రవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు.

'రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జిని అభివృద్ధి చేయాలి'

ప్రజాశక్తి-వన్‌టౌన్: పాతబస్తీ రైల్వే పశ్చిమ బుకింగ్ కౌంటర్ వద్ద నుండి డిఆర్ఎం కార్యాలయం వరకు ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జిని అభివృద్ధి చేసి పాతబస్తీ నుండి టూ టౌన్ వైపు వెళ్లేందుకు అవకాశం కల్పించడం ద్వారా పాతబస్తీ ట్రాఫిక్ నివారణకు చర్యలు చేపట్టాలని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం బ్రిడ్జిని సిపిఐ బృందం పరిశీలించింది. ఫుట్ ఓవర్ బ్రిడ్జిని అభివృద్ధి చేయాలని, బ్రిడ్జికి రెండు వైపుల ఉన్న రేకులు ఉండటంతో దానిపై ప్రయాణించే వారు క్రింద వారికి కనిపించడం లేదని, బ్లేడ్ బ్యాచ్ ఆగడాలపై పోలీసులు దృష్టి సారించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య, డివిజన్ కార్యదర్శులు పగిడిత్తల రాము, మురుగేషన్ రాము, బోరా రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.



బ్యాగ్‌ను బాధితులకు అందజేసిన పోలీసులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీకాకుళం జిల్లాకు చెందిన రాగోలు శంకర్ తన భార్యా పిల్లలతో హైదరాబాద్ నుండి శ్రీకాకుళం వెళ్తున్నాడు. శుక్రవారం విజయవాడ రైల్వే స్టేషన్‌లో దిగి కనకదుర్గమ్మ దేవాలయానికి వెళ్లే క్రమంలో స్టేషన్ వద్ద ఓ ఆటోను ఎక్కారు. అందులో బంగారు ఆభరణాలు కలిగిన బ్యాగును మర్చిపోయారు. కొద్ది సేపటి తరువాత బ్యాగ్ ఆటోలో మరిచిపోయినట్లు గ్రహించి వన్‌టౌన్ సీఐ సురేష్‌రెడ్డికి తెలియజేశారు. అనంతరం సీసీ కెమేరాల ద్వారా వీడియో ఫుటేజ్‌ను పరిశీలించి ఆటోను గుర్తించి తనిఖీ చేయగా ఆటోలోనే వెనుక భాగంలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పశ్చిమ ఏసీపీ హనుమంతరావు, వన్‌టౌన్ సీఐ రావి సురేష్‌రెడ్డి బాధితులకు బ్యాగును అందజేశారు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్ దేరంగుల శేషయ్యకు రూ.వెయ్యి నగదు బహుమతి అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రైం ఎస్ఐ ఆర్.రఘునాథ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అమ్రితసాయిలో సంక్రాంతి సంబరాలు



ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రామ్మోహనరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని, ఈ సంక్రాంతికి ప్రతి ఇల్లు ధన, ధాన్యాలతో, భోగ భాగ్యాలతో కళకళలాడుతూ ఉండాలనా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాలలో సంక్రాంతి పండుగ ప్రతిబింబించేలా పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కెబిఎన్ విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: కష్ణా విశ్వవిద్యాలయం ఇటీవల నిర్వహించిన అంతర్ కళాశాలల వెయిట్ లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్ పోటీలలో పాల్గొన్న తమ విద్యార్థులు పలు బహుమతులను సాధించి మిస్టర్ కష్ణాగా, యూనివర్సిటీ స్ట్రాంగ్‌మెన్‌గా నిలిచారని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.నారాయణరావు తెలిపారు. ఇటీవల ఇబ్రహీంపట్నం జాకీర్‌హుస్సేన్ కళాశాలలో కష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల పోటీలు జరిగాయని పేర్కొన్నారు. అందులో తమ విద్యార్థి పి.భరత్‌కుమార్ గోల్డ్‌మెడల్ సాధించి యూనివర్సిటీ స్ట్రాంగ్‌మెన్ అవార్డు సాధించారని పేర్కొన్నారు. బెస్ట్ ఫిజిక్‌లో బి.రవికుమార్ తన సత్తాను చాటి గోల్డ్‌మెడల్‌ను సాధించారని తెలిపారు. పి.వెంకట్ గోపాల్, వి.రక్షిత బంగారు పతకాలు, ఆర్.యశ్వంత్, జె.సాంబశివ, రజిత, పి.నిఖిత కాంస్య పతకాలను సాధించారని వివరించారు. అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు భరత్‌కుమార్, రవికుమార్, రక్షిత ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్ డి.హేమచంద్రరావులను కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

సందడిగా సంక్రాంతి ఆటల పోటీలు



పమిడిముక్కల మండలంలో



ఉంగుటూరులో

ప్రజాశక్తి-యంత్రాంగం

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లాలోని పలుప్రాంతాల్లో ఆటల పోటీలు శుక్రవారం ఉత్సాహపూరితవాతావరణంలో జరిగాయి.

గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, పంచాయతీ, సచివాలయం పరిధిలో మహిళలు పాల్గొన్నారు. రంగవల్లులను అందంగా తీర్చిదిద్దారు. గెలుపొందిన వారికి ఎంపీడీవో దారపు శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ కనకదుర్గ, ఈవోపీఆర్డి దిలీప్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నరసింహారావు బహుమతులు అందజేశారు. శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి కుమార్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. **ఉంగుటూరు :** ముగ్గులు, గంగిరెద్దుల ఆటలు అంటేనే సంక్రాంతి సంబరాలకు నిదర్శనమని ఉంగుటూరు ఎంపీపీ వి.సరోజినీ అన్నారు. శుక్రవారం ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలను, గంగిరెద్దు ఆటలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరిరావు, ఇఒపిఆర్డి భాష, పంచాయతీ సర్పంచ్ పాల్గొన్నారు. మోపిదేవి: సంక్రాంతి పండుగకు అతివలు తీర్చి దిద్దే రంగవల్లికలు శోభను తెస్తాయని గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ (రాజా) అన్నారు. మోపిదేవిలో టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రముఖులు రావి బాబూరావు మాట్లాడారు. జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, సీడీసీ ఛైర్మన్ రావి నాగేశ్వరరావు పోటీలను పర్యవేక్షించగా, సర్పంచ్ నందిగం మేరీరాణి పాల్గొన్నారు. **పమిడిముక్కల :** గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం సంప్రదాయంగా వస్తోందని లంకపల్లి గ్రామ సర్పంచ్ వేమూరి రత్నకుమారి అన్నారు. శుక్రవారం పమిడిముక్కల మండలంలోని లంకపల్లి సచివాలయం పరిధిలోని హనుమంతపురం అంగన్వాడీ కేంద్రాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు, యువతులు, మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయదుర్గ, హనుమంతపురం సర్పంచ్ కలపాల రాంబాబు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** గుడివాడ మందపాడు గేటు దగ్గర ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటలు, ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు అధ్యక్ష కార్యదర్శులు కుమారి, రజిని శుక్రవారం తెలిపారు. జూనియర్స్‌కు రన్నింగ్ రేసు , లెమన్ స్పూను, సీనియర్స్, జూనియర్స్ విభాగంలో ఆటలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో కన్సొలేషన్ బహుమతులు అందజేసినట్లు వివరించారు. ఆశ వర్కర్ ఆదిలక్ష్మి కుమారి, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



గుడ్లవల్లేరులో

మెల్విన్ జోన్స్ జయంతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక లయన్స్ సేవాభవనంలో శుక్రవారం లయన్స్ అంతర్జాతీయ సంస్థ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు శుక్రవారం అందజేశారు.



రోగులకు పండ్లు, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీచేశారు. సీనియర్ లయన్స్ ప్రతినిధులకు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.బాపయ్య చౌదరి, ఇ.ఉమామహేశ్వరరావు, వైసిపి ప్రసాద్, సిహెచ్ రాజా, శ్రీరామూర్తి, సుభాష్‌చంద్రబోస్, గుమ్మడి రామకృష్ణ, జె.మోహనరావు, పరందామయ్య, చంద్రశేఖర్, జె.ఎస్.మన్యం, నాగేశ్వరావు, రవికుమార్, వెంకట్రావు, విశ్వం, నాయుడు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి ఎస్ఐగా సందీప్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -మొవ్వ

కూచిపూడి పోలీసుస్టేషన్ నూతన ఎస్ఐగా డి సందీప్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా చల్లపల్లి పోలీసు స్టేషన్ నుంచి బదిలీపై కూచిపూడి వచ్చారు. నాటుసారా,గంజాయి ,జూదాలపై ఉక్కుపాదం మోపి అక్రమార్కులకు సింహస్వప్నంగా నిలిచారు. పలు ప్రతిష్టాత్మక కేసుల పరిష్కారంలో చాకచక్యంగా వ్యవహరించి ఉన్నతాధికారుల,ప్రజల మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో



రాజీ పడే ప్రసక్తే ఉండదని స్పష్టంచేశారు. ప్రజల సహకారంతో మంచి సేవలు అందించేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. స్టేషన్ సిబ్బంది నూతన ఎస్ఐ డి సందీప్‌కు సాదర స్వాగతం పలికారు.

త్రిపురనేని రామస్వామికి ఘన నివాళి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

కవిరాజు త్రిపురనేని రామస్వామి పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు బివి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని అంగలూరు ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్లో శుక్రవారం ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు దావులే అజయ్, గౌరవ అధ్యక్షులు మామిడి బాబురావు, గ్రామ కార్యదర్శి శిలుముల కృష్ణ, గ్రామ ఉప అధ్యక్షులు పెద్దిరాజు, కమిటీ సభ్యులు తంగిరాల రమేష్,




గుడ్లవల్లేరులో

సత్యనారాయణ, చాట్ల అర్జునరావు, కొడాలి ఇజ్రాయిల్, కొడాలి నాని తదితరులు పాల్గొన్నారు. కపిరాజు రామస్వామి సంస్కర్తగా చేసిన సేవలు నిరుపమానమని వక్తలు కొనియాడారు. స్థానిక గ్రంథాలయశాఖ భవనంలో గురువారం 'కవి రాజు రచనలు-సమాజంపై ప్రభావం' అనే అంశంపై సదస్సు జరిగింది. సాహితీ స్రవంతి మండల కన్వీనర్ తలసిల నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. రామస్వామి చిత్రపటానికి పంచాయతీ కార్యదర్శి అరికేపల్లి జయలక్ష్మి నరసింహారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు రామస్వామి సాహిత్యానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ ఆఫీస్ టైపిస్ట్ పీటర్, సోమరాజు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రామస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రతినిధులు



కారుణ్య నియామక పత్రాలను అందజేస్తున్న ఉప్పాల హారిక

అంకితభావంతో పని చేయాలి

జడ్‌పి ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసి భవిష్యత్తులో ఉద్యోగోన్నతులు పొందాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక ఆకాంక్షించారు. విధి నిర్వహణలో అసువులు బాసిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఉప్పాల హారిక నియామక పత్రాలను అందించారు.శుక్రవారం జిల్లా పరిషత్‌లో 15 మందికి కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు 5 గురికి ప్రమోషన్లు కల్పిస్తూ మొత్తం 20 మందికి ఉమ్మడి కృష్ణా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విధులను కేటాయిస్తూ నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తూ చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేసేలా, నియామకంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బంటుమిల్లి : బంటుమిల్లి మండలంలోని అర్తమూరులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం జరిగింది. బంటుమిల్లి ఎంఇఒ కెఎస్‌వి ప్రసాద్, అర్తమూరు గ్రామ సర్పంచ్ బొర్రా రమేష్, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ పోలగాని కంట్లయ్య హాజరై మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకానికి 200 ప్లేట్లు , బీరువాను అమెరికాలో స్థిరపడిన పూర్వ విద్యార్థి మాకాల హరినాథ్ విరాళంగా పంపించారు. వీటిని ఎంఇఒ, సర్పంచ్ చేతులమీదుగా పాఠశాలకు అందించారు. పూర్వ విద్యార్థులు తమ గురువులకు ఘనంగా సత్కరించారు. 1997-2002 పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రాల్లో డిఎస్ఒ తనిఖీ

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా)

జిల్లా పౌర సరఫరాల అధికారి వి.పార్వతి శుక్రవారం



సరుకులను పరిశీలిస్తున్న డిఎస్ఒ పార్వతి

మచిలీపట్నంలో వివిధ అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి కందిపప్పు నాణ్యత పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎండియూ ఆపరేటర్ల ద్వారా రైస్ కార్డు దారులకు నాణ్యమైన కందిపప్పును కిలో ఒక్కింటికి రూ.67 రూపాయలకే అందజేస్తోందన్నారు. జిల్లాలో 5.20 లక్షల రైస్‌కార్డులకు పంపిణీ చేస్తామన్నారు. మచిలీపట్నంలో స్థానిక సర్కార్ తోట, విశ్వబ్రాహ్మణ కాలనీ, చిలకలపూడి లలో అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశామన్నారు.

కారకంపాడులో విషాదఛాయలు

ప్రజాశక్తి - మొవ్వ : మాజీ ఎంపి కె.పి.రెడ్డియ్య మృతితో ఆయన స్వగ్రామమైన కారకంపాడులో విషాదఛాయలు అలముకున్నాయి. శుక్రవారం తుదిశ్వాస విడిచిన ఆయన రాజకీయాల్లో అధిష్టించిన వివిధ పదవులను స్థానికులు గుర్తుచేసుకుంటున్నారు. ఏ స్థాయిలో ఉన్నా వ్యవసాయం, పశుపోషణ పట్ల ఎక్కువగా మక్కువ చూపే ఆయన తరచూ వ్యవసాయ క్షేత్రాలు, పాడి పశువులను సందర్శిస్తూ రైతులకు, కూలీలతో ముచ్చటిస్తూ పలు సూచనలు చేసేవారు.


విజయవాడలో నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

పలువురు నేతల సంతాపం

రెడ్డియ్య మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పామర్రు శాసనసభ్యులు కైలా అనీల్ కుమార్ అన్నారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. శాసన సభ్యులు కె.పార్ధసారధితోపాటు ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, మాజీ ఎంఎల్‌సి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, సిపిఐ కృష్ణాజిల్లా నాయకులు మేరుగు విజయకుమార్, అయ్యంకి సర్పంచ్ సునీల్, వివిధ పార్టీల నేతలు అధికార, అనధికార ప్రముఖులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

సిపిఎం నేతల సంతాపం

రెడ్డియ్య మృతికి సిపిఎం కృష్ణాజిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, మండల కార్యదర్శి బొల్లా సుబ్రహ్మణ్యం తదితరులు సంతాపం తెలిపారు. సిపిఎం నాయకులు మద్దుల బసవరావు, ఉప్పలపు వెంకటాద్రి, సీనియర్ నాయకులు పామర్తి కోటేశ్వరరావు, ఐద్వా జిల్లా అధ్యక్షులు చేబ్రోలు బసవపూర్ణమ్మ, సిఐటియు మండల కార్యదర్శి కాకి రాజశేఖర్ తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు. రెడ్డియ్య కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

విమానాశ్రయ కారిడార్ పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం నగరంలో క్షేత్ర స్థాయిలో అధికారులతో కలిసి పర్యటించారు. జాతీయ రహదారి వెంట చేపడుతున్న గన్నవరం ఎయిర్ పోర్ట్ కారిడార్ పనుల నాణ్యత విషయంలో ఏవిధమైన రాజీలేకుండా ఎప్పటికప్పుడు వాటి నాణ్యత ప్రమాణాలు స్వయంగా పరిశీలించి పనుల వివరాలను అడిగి తెలుసుకుని సూచనలిచ్చారు. పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం రామవరప్పాడు రింగు, ప్రసాదంపాడు వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి మెటీరియల్ త్వరగా తెప్పించుకోవాలని సూచించారు. టైల్ అంచులు పగిలిపోవడం గమనించి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ ఇంజినీర్ యం.ప్రభాకర్ రావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.




విజయవాడ రైల్వేస్టేషన్లో ప్రయాణీకుల సంక్రాంతి పండుగ రద్దీ

నాబార్డు సహకారం మరువలేనిది

హ్యాండీ క్రాఫ్ట్ మేళా, అమ్మకాల ముగింపులో శిల్ప గురు జాతీయ అవార్డు గ్రహీత గంగాధర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గ్రామీణ మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు ప్రదర్శనతో కూడిన మార్కెట్, కొనుగోలు మద్దతు అందించి సహకరించిన నాబార్డ్ వారి సహాయం ఎంతో సంతప్తి కలిగించిందని ముఖ్య అతిథి, శిల్ప గురు జాతీయ అవార్డు గ్రహీత కె.గంగాధర్ తెలిపారు. శుక్రవారం పటమట పంట కాల్వ మేరీ స్టెల్లా కాలేజ్ ఆడిటోరియంలో జరిగిన నాబార్డ్ హ్యాండీ క్రాఫ్ట్ మేళా ప్రదర్శన, అమ్మకాల ముగింపు కార్యక్రమంలో గంగాధర్ మాట్లాడుతూ హస్తకళ, చేనేత వస్త్ర పరిశ్రమ, నైపుణ్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వంతోపాటు నాబార్డ్ వంటి సంస్థల సహకారం అద్భుతమని ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటికే పోచంపల్లి, పొందూరు, వెంకటగిరి, మంగళగిరి, మహేశ్వరీ, కలంకారీ, కొండపల్లి, ఏటికొప్పాక, తిరుపతి లలో కొనసాగుతున్న చేనేత వస్త్రాల తయారీకి తోడు చెక్కబొమ్మలు, గాజు, లెదర్, జూట్ వంటి ముడిసరుకుతో స్టాళ్లలోనే పలు వస్తువులను తయారు చేయడంతో కొనుగోలుదారులు సంతప్తి వ్యక్తం చేయడం ఈ ప్రదర్శనలో మరో ప్రత్యేకత కలిగి ఉన్నట్లు వివరించారు. నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ బి.ఉదయ భాస్కర్ మాట్లాడుతూ మహిళా సంస్థల ఉత్పత్తులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు నాబార్డు సంస్థ సహకారంతో ప్రదర్శనతో కూడిన అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న చేనేత కళాకారులు, మహిళా సంఘ సభ్యులు తమ ఉత్పత్తులు, వారి కళ పట్ల అత్యంత గర్వంగా ఉండడంతో ఎంతో శ్రమతో కూడిన పనితనంతో అందమైన గాజు, లెదర్, చెక్క కళాఖండాలు ప్రదర్శనలో ఉంచి సంతోషకరమైన అమ్మకాలు జరిగాయని తెలిపారు. ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. ఎస్. రెడ్డి మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న చేనేత కళల సంప్రదాయాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలన్న తపన ఇక్కడి నేతన్నల్లో స్పష్టంగా కనిపించిందన్నారు. ఇతర దేశాలకు భిన్నంగా ఒకేచోట వందలాది మంది చేనేత హస్త కళాకారులు కలిసి పనిచేయడం ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతున్నట్లు తమ సంస్థ గుర్తించిందని రెడ్డి వివరించారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులకు, ఉత్పత్తిదారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం కళాకారులు, ఉత్పత్తిదారుల వివరాలతో కూడిన కేటలాగ్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కెవిఎస్.ప్రసాద్ (నాబార్డు డిజిఎమ్), ఎమ్.ఎస్. ఆర్.చంద్రమూర్తి, మిలింద్ చౌసల్కర్, మేరాలాల్, మహంతి, హరీష్, స్థానిక బ్యాంకు కాలనీ, టీచర్స్ కాలనీ, పోస్టల్ కాలనీ వాసులు, కొనుగోలుదారులు పాల్గొన్నారు.



ముగింపు కార్యక్రమం

మొదటి పేజీ తరువాయి


విజయవాడ రూరల్ మండలంలో ఏర్పాటు చేసిన బరి

తగ్గేదేలే....

కూడా బరుల వద్ద పందెంరాయుళ్లు ఘర్షణలకు దిగే అవకాశం ఉందని గండేపల్లి గ్రామ సర్పంచ్ బొక్కా రవికుమార్ పేర్కొన్నారు. అందువల్ల గ్రామంలో కోడి పందేలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ, పోలీసులకు విజ్ఞప్తి చేశారు. పందేలు జరకుండా చర్యలు తీసుకోవాలని జై భీమ శ్రీనివాస్ ఇటీవల విజయవాడ సీపీతోపాటు పలువురు ఉన్నాతస్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే విజయవాడ రూరల్ మండలంలో ఊరురా కోడిపందేల బరులు సిద్ధమయ్యాయి. అంబాపురం, జక్కంపూడి, కొత్తూరు తాడేపల్లి గ్రామాల పరిధిలో విజయవాడ, మైలవరం ప్రాంతాలకు చెందిన అధికార పార్టీ ప్రజాప్రతినిధుల సహకారంతో బరులు సిద్ధమయ్యాయి. చల్లపల్లి మండలం వెలువోలులో కృష్ణానది కరకట్ట సమీపంలో కోడి పందేల బరులను సిద్ధం చేశారు. పోలీసుల అనుమతులు ఉన్నాయంటూ పందెపురాయుళ్లకు నిర్వాహకులు హామీ ఇస్తున్నారు. అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు బరుల వద్ద హడావుడి చేస్తున్నారు.

పెంచిన రోడ్ టాక్స్‌ను రద్దు చేయాలి

వద్ద కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. పెంచిన 30 శాతం రోడ్డు టాక్స్‌ను రద్దు చేయాలని, జీఓ నెంబర్ 21ని ఉపసంహరించుకోవాలని కార్మికులు నినాదాలు చేశారు. గవర్నర్‌పేట అన్నపూర్ణ థియేటర్ వద్ద జరిగిన కార్యక్రమంలో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి కె.దుర్గారావు మాట్లాడుతూ ఇప్పటికే మోటారు రంగం అనేక ఒడిదుడుకులతో కొట్టుమిట్టాడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మోటార్ వెహికల్ చట్ట సవరణ చేసి మోటారు రంగ కార్మికులపై వేలాది రూపాయల భారం మోపుతున్నాయని విమర్శించారు. జరిమానాలతోపాటు ఏళ్ల తరబడి జైలు శిక్షలు విధించడంతోపాటు బీమా ప్రీమియం, గ్రీన్‌టాక్స్, పెట్రోల్, డీజిల్, గ్యాస్, మోటార్ స్పేర్ పార్ట్స్ ధరలు విపరీతంగా పెంచడంతో మోటారు రంగ కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కరోనా తర్వాత కిరాయిలు లేక వారి కుటుంబాలు గడవడమే కష్టంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి పెంచిన రోడ్డు టాక్స్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ముఠా వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఎం. సీతారాములు, ఎం.బ్రహ్మయ్య, సి.హెచ్.నరసింహులు, బి.సూర్యనారాయణ, పెద్దిరాజు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాణిగారితోటలో జరిగిన కార్యక్రమంలో నాయకులు రూబెన్ కుమార్, టి.చంద్రశేఖర్, కందుకూరి వెంకటేశ్వరరావు, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేతన్నల్లో కానరాని సం'క్రాంతి'

సమయంలో అమ్మకాలు పెంచేందుకు వినియోగదారులకు 30 శాతం రాయితీ ఇస్తోంది. సొసైటీలకు మార్కెటింగ్ ఇన్సెంటివ్ ఇస్తోంది. నూలు వస్త్రాల నేతలకు అవసరమైన దారం కొనుగోలుపై రాయితీ ఇవ్వాల్సి ఉంది. కార్మికులు తమ వేతనాల్లో నుంచి పొదుపును త్రిఫ్టుఫండ్ రూపంలో తిరిగి చెల్లించాలి. సొసైటీల్లో పెట్టుబటికి కెడిసిసి బ్యాంకు నుంచి తీసుకునే రుణాలకు పావలా వడ్డీ పథకాన్ని వర్తింప చేస్తోంది. అయితే మూడేళ్లుగా సొసైటీలకు ఇవ్వాల్సిన రిబేటును ప్రభుత్వం నిలిపివేసింది. సొసైటీలు కొనుగోలు చేసే నూలు (యార్న్)పై ప్రభుత్వం 20 శాతం రాయితీని అందిస్తుంది. 2019-20, 2020-21 నుంచి 40 శాతానికి రాయితీని పెంచినా నిధులు విడుదల చేయలేదు. చేనేత సహకార సంఘాల్లోని కార్మికులు తమ వేతనాల్లోంచి చేసే పొదుపును త్రిఫ్ట్ ఫండ్ రూపంలో ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది. అయితే 2017-18 ఆర్థిక సంవత్సరం నుంచి త్రిఫ్టు ఫండ్ నిలిచిపోయింది. దీంతో చేనేత సొసైటీల నిర్వహణ భారంగా మారింది. వీటిపై ఆధాపడిన కార్మికుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి.

సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలకు చేయూత : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రధానమంత్రి - సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ (పీఎం-ఎఫ్ఎంఈ), ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రోసెసింగ్ సొసైటీ (ఏపీఎఫ్ పీఎస్) పథకం కింద సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత నిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. శుక్రవారం ఆయన తన చాంబర్ లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్‌తో కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో నడుస్తున్న అసంఘటిత సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలు పురోగాభివద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు గరిష్టంగా రూ.కోటి వరకు రుణం, ప్రాజెక్ట్ వ్యయంలో 35 శాతం వరకు రుణ అనుసంధాన రాయితీ (గరిష్టంగా రూ.10 లక్షలు) ఇస్తామన్నారు. ప్రాజెక్ట్ వ్యయంలో పది శాతం బెనిఫిషరీ వాటాను పెట్టుబడి పెట్టగలిగే ఆర్థిక సామర్థ్యం కలిగి ఉండాలన్నారు. ప్రస్తుత వ్యాపారంలో కొనసాగుతున్న అన్ని సూక్ష్మ పరిశ్రమల వారు దీనికి అర్హులని పేర్కొన్నారు. ఔత్సాహికులైన యువతీ యువకులు, డ్వాక్రా మహిళలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, సహకార సంఘాలు


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌భాష

https://pmfme.mofpi.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎపి ఎఫ్‌పిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.మహాలక్ష్మి, డిఆర్‌డిఎ పీడీ ప్రసాద్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి మనోహరరావు, పశుసంవర్ధకశాఖ జేడి కె.చంద్ర శేఖరరావు, మత్స్యశాఖ జేడి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మత్స్య పరిశ్రమలను ప్రోత్సహించాలి

జిల్లా మత్స్యశాఖ నుంచి లబ్ధి పొందేందుకు వివిధ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తన చాంబర్లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన స్కీమ్ కింద మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మత్స్య సంపద యోజన స్కీమ్ కింద దరఖాస్తు చేసుకున్నవారి దరఖాస్తులను పరిశీలించి ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. చెరువుల నిర్మాణం, సర్క్యులేటరి ఆక్వా కల్చర్ సిస్టం, ఫిష్ ఫీడ్ మీల్, ద్విచక్ర వాహనాలు, ఇన్సులేటర్ త్రీ వీలర్ వాహనాలు, తదితర అంశాలపై చర్చించి కమిటీ సమావేశం తిరిగి మరొకసారి నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మత్స్యశాఖ పథకాల గురించి ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్‌తో కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్.శ్రీనివాసరావు, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, డి ఆర్ డి ఏ పిడి సి.ఎస్ ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, ఇరిగేషన్ ఎస్ఈ, కేడీసీసీ బ్యాంక్ జనరల్ మేనేజర్, మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, ఎఫ్‌డిఒలు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ల సంక్షేమానికి వంశీ ప్రాధాన్యత : వైసిపి

ప్రజాశక్తి-గన్నవరం

నియోజకవర్గంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు ఎమ్మెల్యే వంశీ అన్నగా అండగా ఉంటాడని చెప్పడంలో అతిశయోక్తి లేదని వైయస్సార్సీపి ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిన ఎనిమిది గ్రామాల్లోని సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది, వాలంటీర్లు 228 మందికి ఎమ్మెల్యే సొంత నిధులతో అందించిన ఆధునిక సెల్‌ఫోన్లను శుక్రవారం ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గన్నవరం ఎంపీపీ అనగాని రవి, ఉంగుటూరు ఎంపీపీ వి. సరోజినీ మాట్లాడారు. వైఎస్‌ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, విజయవాడ మాజీ ఏఎంసీ చైర్మన్ కొమ్మాకోట్లు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని పాల్గొన్నారు. కార్యక్రమంలో గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.




సెల్‌ఫోన్లు అందజేసిన నాయకులు

22న చేతివృత్తిదారుల జిల్లా సదస్సు

ప్రజాశక్తి -మొవ్వ

ఎపి చేతి వృత్తి దారుల కృష్ణా జిల్లా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22న ఉదయం 11 గంటలకు గుడివాడ సిఐటియు కార్యాలయంలో జరగనున్న జిల్లా సదస్సును విజయవంతం చేయాలని కమిటీ నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం పామర్రు ప్రజాసంఘాల కార్యాలయంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఎపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కాటూరి నాగభూషణం, నాయకులు చిక్కవరపు వెంకట రెడ్డియ్య, పెందుర్తి మహేష్, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు,కొప్పానాతి తాతయ్య, ఎపి కల్లు గీత కార్మిక సంఘం కార్యదర్శి వాకా రామచంద్ర రావు,భూపతి బోడిబాబు,వీరంకి నరసింహారావులు పాల్గొని సదస్సు ఏర్పాట్లను సమీక్షించారు. రాష్ట్ర కన్వీనర్ మన్నూరు భాస్కరరావు హాజరవుతారని నాయకులు తెలిపారు. అనంతరం కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కబడ్డీ పోటీలు ప్రారంభం

మోపిదేవి : చల్లపల్లి పోలీస్ సర్కిల్ ఆధ్యర్యంలో మోపిదేవిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ల్లో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు పండుగ వాతావరణంలో జరుగుతున్నాయి. చల్లపల్లి సి.ఐ భీమేశ్వర రవి కుమార్ ఆధ్యర్యంలో అవనిగడ్డ డి.యస్.పి మహబూబ్ భాషా కబడ్డీ పోటీలను ప్రారంభించారు.మోపిదేవి యస్.ఐ పద్మ పర్యవేక్షణలో క్రీడాకారులను అవనిగడ్డ శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు, సర్పంచ్ నందిగం మేరీ రాణి లు పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సర్పంచ్ రావి నాగేశ్వరరావు తొలుత కూతకు వెళ్లి, క్రీడాకారులను ఉత్సాహ పరిచారు.తొలుత ఘంటసాల 7 బుల్లెట్స్, కోసూరువారిపాలెం జట్లు తలపడగా 14, 26 పాయింట్లతో కోసూరువారిపాలెం జట్టు విజయం సాధించింది.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు మెడబలిమి మల్లిఖార్జున రావు, ఘంటసాల యస్.ఐ కుడిపూడి శ్రీనివాస్, పి.ఏ.సి.యస్ మాజీ ఛైర్మన్ కామిశెట్టి వెంకట సురేష్ బాబు లతో పాటు పిడి లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

పేదల సంక్షేమం పట్టదా ? : ఆళ్ల

ప్రజాశక్తి-ఉంగుటూరు

రాష్ట్రంలోని పేదల సంక్షేమాన్ని రాష్ట్రప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవటం లేదని టిడిపి ఉంగుటూరు మండల అధ్యక్షులు డాక్టర్


నిరసన తెలియజేస్తున్న టిడిపి నాయకులు

ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి విమర్శించారు. టిడిపి ఆధ్వర్యంలో వైసిపి ప్రభుత్వ తీరును నిరశిస్తూ 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం శుక్రవారం గ్రామ పార్టీ అధ్యక్షులు బోకినాల నాగేశ్వరారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పరిటాల విష్ణు, కాట్రగడ్డ సత్యప్రసాద్, కడియాల ఉమామహేశ్వరావు, రామ్మోహనరావు, కలపాల పవన్, నిమ్మకూరి వినయ్, కాటూరి సోమయ్య, దుగ్గి నాగరాజు, కలపాల సురేష్, ఎం.రమేష్, జి.కోటయ్య, గ్రామ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

పండుగ రోజుల్లోనూ విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

మచిలీపట్నం రూరల్ : ఈ నెల 14,,15,16 తేదీల్లో కూడా మచిలీపట్నం డివిజన్‌లోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో బిల్లులు వసూలు కేంద్రాల్లో చెల్లించొచ్చునని మచిలీపట్నం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.భాస్కరరావు ఒక ప్రకలనలో తెలిపారు.

బీరు సీసాలతో పరస్పర దాడులు

మచిలీపట్నం అర్బన్ : స్థానిక దుర్గా బార్ అండ్ రెస్టారెంట్లో ఇద్దరు వ్యక్తులు బీరు సీసాలతో ఒకరిపై మరొకరు దాడి చేసుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. తప్ప తాగి ఇద్దరూ ఘర్షణకు దిగినట్లుగా సమాచారం. ఇద్దరు మధ్యలో జరిగిన రగడ దాడికి దారి తీయటంతో తీవ్రగాయాలు గాయాలయ్యాయి. ఇనకుదురుపేటకు చెందిన ఎండీ ఇలియాస్, సుకర్లబాదుకు చెందిన హైదరుకు గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం విజయవాడ ఆసుపత్రికి తరలించారు.

అగ్నిప్రమాదంలో మూడు ఇళ్లు దగ్ధం

పెదపారుపూడి : మండల కేంద్రమైన పెదపారుపూడిలోని బిసికాలనీలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో మూడిళ్లు దగ్ధమయ్యాయి. మానుపాటి వీరబ్రహ్మం, నగుళ్ల శ్రీరాములు, తోట నాగేశ్వరావులకు చెందిన పూరిళ్లు పూర్తిగా కాలిపోయాయి. బాధిత కుటుంబాల వారికి గ్రామ సర్పంచ్ చప్పిడి సమీరా, రెవెన్యూ సిబ్బంది బియ్యం, పప్పు, ఉప్పులు, ఉల్లిపాయలను తక్షణ సహాయంగా అందజేశారు. స్థానిక విఆర్ఓ చాట్ల అజయ్ కుమార్. సర్పంచ్ చప్పిడి సమీరా, ఇన్చార్జి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాల గోపాల్, విఆర్ఎలు పాల్గొన్నారు.

తంబి ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి-గన్నవరం

కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పెద అవుటపల్లి గ్రామంలో బ్రదర్ జోసఫ్ తంబి తిరునాళ్ళ మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా తంబి సమాధి వద్ద ప్రార్థనలు చేసి, ప్రధాన గురువులు రెవరెండ్ ఫాదర్ కరుణాకర్ కాసు, ప్రొవిన్షియల్‌కు బ్యాండు మేళాలతో తంబి సమాధి నుండి నిర్వాహకులు స్వాగతం పలికారు. తంబి కళావేదిక వద్ద విశ్వాసులు దివ్య పూజను నిర్వహించారు. పుణ్యక్షేత్ర రెక్టార్ రెవరెండ్ ఫాదర్ సుధాకర్ లారెన్స్ గురువులు, యాత్రికులను సాదరంగా ఆహ్వానించారు. గురుత్వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న రెవరెండ్ ఫాదర్ ప్రవీణ్ కుమార్ బోయపాటి అభినందనలు తెలిపారు. కరుణాకర్ తన ప్రసంగంలో తంబి విశ్వాస జీవితాన్ని గురించి బోధించారు. విశ్వాసం మానవుల జీవితాలకు ఆయువు పట్టు అని అన్నారు. ఫాదర్ రవి మద్దాల విశ్వాసులతో ప్రార్థనలను చేయించారు. ఫాదర్ కరుణాకర్ కాసు, ప్రొవిన్షియల్, రెవరెండ్ ఫాదర్ ప్రవీణ్ కుమార్ బోయపాటికి శాలువాలతో సన్మానం చేశారు. జోసఫ్ తంబి మెమెంటోలను అందించారు. మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి యాత్రికులు వేలాది సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని గురువులు వివరించారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లుచేశామన్నారు.


ప్రార్థనల్లో పాల్గొన్న పాదర్లు


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కొనకళ్ల, కొల్లు తదితరులు

బిసిల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం : కొనకళ్ల, కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో బీసీ సంక్షేమాన్ని మంట కలుపుతూ వారి సంక్షేమానికి ఉపయోగించాల్సిన సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించి సాధికారకతను మంటగలిపారని టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర విమర్శించారు. కృష్ణాజిల్లా పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు పెన్నెంటి శ్రీనివాసరావు అధ్యక్షతన రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి పర్యవేక్షణలో మచిలీపట్నం లలిత కన్వెన్షన్‌లో కష్ణాజిల్లా బిసి సెల్ ఆత్మీయ సమావేశం జరిగింది. కొనకళ్ల, కొల్లు మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదరణ పథకం రద్దుచేసి పరికరాలను తుప్పు పట్టించారన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ బీసీ ముఖ్య నాయకులు శ్రేణులు మరియు పార్టీ నేతలు పాల్గొన్నారు.



విజేలతకు బహుమతులు అందజేస్తున్న బాబూరావు

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆటల పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ: సింగ్‌నగర్ 64వ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆటల పోటీలు ఐద్వా, సిఐటియు, డివైఎఫ్ఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిర్వహించారు. డివిజన్‌లోని ప్రజాశక్తి నగర్, కండ్రిక మునిసిపల్ స్కూల్ తదితర పలు ప్రాంతాల్లో ముగ్గులపోటీలు పెద్ద ఎత్తున జరిగాయి. లెమన్ స్పూన్, త్రో బాల్, మ్యూజికల్ చైర్స్ వంటి ఆటలను నిర్వహించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో చిన్నారులతో కళారూపాల ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ సంక్రాంతి అనేది కుల మతాలకు అతీతంగా రైతులు పంట చేతికొచ్చే సమయంలో అందరూ సంతోషంగా జరుపుకునే పండుగ అన్నారు. నేడు రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధరలు లేక అప్పులపాలౌతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహిళలకు, యువతకు ఈ ప్రాంతంలో ఆటల పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. నేడు యువత ఆడుకునేందుకు క్రీడామైదానాలు లేవని, వాటిని ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, ఐద్వా సెంట్రల్ కార్యదర్శి జి.ఝాన్సీరాణి, 64వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జి.లత, పి.పిచ్చమ్మ, నాయకులు జి.సావిత్రి, సురేష్, సాంబిరెడ్డి, రమేష్, నసీమా పాల్గొన్నారు.

బిఎండబ్ల్యు ఎక్స్ఎం అల్టిమేట్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: లగ్జరీ కారు బిఎండబ్ల్యు ఎక్స్ ఎం అల్టిమేట్ కారును మార్కెట్లోకి విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధి విక్రమ్‌పవాహ్ ఒక ప్రకటనలో తెలిపారు. మొట్ట మొదటి ఎలక్ట్రిఫైడ్ హై ఎం మోడల్‌గా తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ వాహనం 88 కిలోమీటర్ల వరకు ఆల్ ఎలక్ట్రిక్ రేంజ్ కలిగిఉంటుందని, అత్యంత శక్తివంతమైన ఎం ప్రొక్షన్ మోడల్ అన్నారు. ఇది 4.3 సెకన్లలో 0.100 కిలోమీర్ల యాక్సలరేట్ అవుతుందన్నారు. ఎప్పటికపుడు విలాసవంతమైన కార్లను వినియోగదారులకు అందిస్తున్న బిఎండబ్ల్యు సరికొత్తగా తీసుకువచ్చినట్లు తెలిపారు.

'రాకేష్ శర్మను ఆదర్శంగా తీసుకోవాలి'

ప్రజాశక్తి-వన్‌టౌన్: మొదటి అంతరిక్ష వ్యోమగామి రాకేష్ శర్మను రోల్‌మోడల్‌గా తీసుకుని ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాకేష్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎన్.వి.రావు తెలిపారు. శుక్రవారం స్థానిక కేఎల్ రావు నగర్‌లోని రాకేష్ పబ్లిక్ స్కూల్ నందు మొదటి అంతరిక్ష వ్యోమగామి రాకేష్ శర్మ 74వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎన్.వి.రావ్, ప్రభుత్వ ఉపాధ్యాయిని రేణుకాదేవి, అమెరికా బ్యాంకు, వెల్ ఫోర్గో సీనియర్ డిజిటల్ ప్రోడక్ట్ మేనేజర్ బోగవల్లి ఉదయ్ కిరణ్, డాక్టర్ నీరజ కేక్ కట్ చేశారు. అనంతరం పేద మహిళలకు చీరలు, దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ ఎన్.వి.రావు మాట్లాడుతూ అంతరిక్షంలో భారత్ మరింత అభివద్ధి చెందాలని, రాకేష్ శర్మని ప్రతి విద్యార్థి రోల్ మోడల్‌గా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, మల్లేశ్వరి, కమల, సురేఖ, జోజి పాల్గొన్నారు.



క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు

సబ్ జూనియర్, జూనియర్ అంతర్ జిల్లాల హ్యాండ్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం: క్రీడల్లో రాణిస్తే స్థానికంగానే కాకుండా అంతర్జాతీయంగా గుర్తింపు వస్తుందని గన్నవరం మండల పరిషత్ అధ్యక్షులు అనగాని రవి అన్నారు. కృష్ణాజిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గన్నవరంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న 37వ సబ్ జూనియర్, 44వ జూనియర్ అంతర్ జిల్లాల బాలుర హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా 16 జిల్లాల నుంచి 32 జట్లు హాజరయ్యాయి. తొలుత ఎంపిపి అనగాని రవి క్రీడాకారుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ క్రీడాకారులను ప్రభుత్వం కూడా గుర్తించి ఉద్యోగవకాశాలు కల్పిస్తోందన్నారు. అంతర్జాతీయ క్రీడాకారులు పి.వి.సింధు, కిడాంబి శ్రీకాంత్, వెన్నం జ్యోతి సురేఖకు ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగాలను ఇచ్చి గుర్తించిందన్నారు. రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనూ ఖో-ఖో క్రీడకు గుర్తింపురావటానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టీఎస్ఆర్‌కే ప్రసాద్ చేసిన కృషే కారణమన్నారు. గన్నవరం జెడ్‌పిటిసి సభ్యురాలు అన్నవరపు ఎలిజిబెత్ రాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి క్రీడల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. బాలురతోపాటు సమానంగా బాలికలు సైతం రాణించడం ముదావహమన్నారు. ఎపి హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సి.శీనివాసులు మాట్లాడుతూ హ్యాండ్‌బాల్ ఎంతో వేగవంతమైన క్రీడ అని, కాస్త నైపుణ్యాన్ని ప్రదర్శిస్తే గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎండి గౌసాని, ఎపి ఖో-ఖో



సంఘం అధ్యక్షుడు టీఎస్ఆర్‌కే ప్రసాద్, విశ్వభారతి కోచింగ్ సెంటర్ అధినేత ఎస్‌డి లాల్, రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం అధ్యక్షుడు సీహెచ్ రామారావు, ఎపి రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు బి.రామాంజనేయులు, కృష్ణాజిల్లా ఒలింపిక్ సంఘం కార్యదర్శి బూదోటి శివరామ్, కృష్ణాజిల్లా హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్షుడు కేవీఆర్ కిశోర్, ప్రధాన కార్యదర్శి జె.సింహాచలం, కోశాధికారి టి.శ్రీలత, కార్యనిర్వాహక కార్యదర్శి జి.రాంబాబు, బేస్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు మద్దినేని వెంకట సత్య ప్రసాద్, సీనియర్ వ్యాయామ అధ్యాపకుడు మురళీ తదితరులు పాల్గొన్నారు.

సరుకు రవాణా వాహనాలపై

పన్ను పెంపును ఉపసంహరించుకోవాలి



మాట్లాడుతున్న తుమ్మల లక్ష్మణస్వామి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సరుకు రవాణా వాహనాలపై 25 నుండి 30 శాతం మేర త్రైమాసిక పన్ను పెంపునకు జారీచేసిన నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మల లక్ష్మణస్వామి కోరారు. శుక్రవారం విజయవాడలోని కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్రైమాసిక పన్ను పెంపు వల్ల రాష్ట్రంలోని రెండున్నర లక్షల లారీలపై ప్రత్యక్ష ప్రభావం పడుతుందన్నారు. కరోనా కారణంగా తీవ్ర సంక్షోభంలో ఉన్న రవాణా పరిశ్రమకు పొరుగు రాష్ట్రాలు పన్ను మినహాయింపులు ప్రకటించినప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వంతు కనీస ప్రోత్సాహకాలు అందించకపోగా త్రైమాసిక పన్ను పెంచేందుకు నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. గతంలో తమ విజ్ఞప్తులు పరిగణనలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా హరితపన్ను (గ్రీన్ టాక్స్) రెండొందల నుంచి గరిష్టంగా 20 వేల రూపాయలపైగా పెంచిందని, అలాగే 920 రూపాయలుండే వాహన ఫిట్‌నెస్ చలానా 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు ప్రస్తుతం రూ.13,500కు పెంచిందని తెలిపారు. కొత్తగా కొనుగోలుచేసే లారీపై పన్ను 12 శాతం నుంచి 18 శాతానికి రాష్ట్ర ప్రభుత్వం పెంచిందన్నారు. ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి వీరవెంకయ్య మాట్లాడుతూ తమిళనాడు కన్నా మన రాష్ట్రంలో పన్నులు 30 శాతం ఎక్కువగా ఉన్నాయని, కర్ణాటకతో పోలిస్తే ఏపీలో డీజిల్ ధర లీటరుకు 12 రూపాయలు అధికమని చెప్పారు. రవాణా పరిశ్రమను మరింత నష్టాల ఊబిలోకి నెట్టే త్రైమాసిక పన్ను పెంపు యోచనను విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కార్యదర్శులు ఆళ్ల వెంకటేశ్వరరావు, వత్సవాయి కష్ణంరాజు, కోశాధికారి పాలడుగు నగేష్ పాల్గొన్నారు.



రమణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్

టిడిపి 48వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ జన్మదిన వేడుకలు శుక్రవారం పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ ఆశ, గణపా రాము, ఈగల సాంబ, తుపాకుల రవణమ్మ, బంక నాగమణి, భూదాల నందకుమారి, వల్లభనేని ప్రసన్నలక్ష్మి, కొల్లి శారద తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్

40వ డివిజన్‌లోని తన నివాసం వద్ద గట్టువెనక ప్రాంతంలోని నాలుగు డివిజన్‌లకు చెందిన 1400 మంది పేదలకు 16 రకాల నిత్యావసర సరుకుల కిట్లను జనసేన పార్టీ విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్స్ అధినేత షేక్ గయాజుద్దీన్ (ఐజా) శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గయాజుద్దీన్ మాట్లాడుతు పండుగల సందర్భంగా తనవంతుగా నిత్యావసర సరుకులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలమూరి సాంబశివరావు, అబ్దుల్ మున్నా, సయ్యద్ ఆలీ, మెహబూబ్, మైనర్ బాబు, షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతి

ప్రజాశక్తి-వన్‌టౌన్

స్వామి వివేకానంద జయంతి వేడుకలు వన్‌టౌన్‌లోని న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలో నిర్వహించారు. వ్యాపారవేత్త అశోక్ కుమార్ జైన్ వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు మరియు కార్యదర్శి సాయి వినయ్‌కుమార్, ప్రముఖ సిద్ధాంతి శర్మ, సంస్థ సభ్యులు అశోక్, బుజ్జి, శివ, జయలక్ష్మి, అజయ్ పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై పోరాటాలు ఉధృతం

- మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు కాశీనాథ్
- 65 మందితో నూతన నగర కమిటీ ఎన్నిక



వివరాలే తెలియజేస్తున్న కాశీనాథ్

ప్రజాశక్తి-విజయవాడ: కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని, రానున్న కాలంలో ఆయా రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులను సంఘటిత పరిచి పోరాటాలను ఉధృతం చేస్తామని మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు డి.కాశీనాథ్ అన్నారు. స్థానిక ఎంబివికెలో యూనియన్ నగర మహాసభ గురువారం జరిగింది. బాలోత్సవ్ భవన్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో మహాసభ తీర్మానాలను, నూతన కమిటీ వివరాలను కాశీనాథ్ తెలిపారు. 65 మందితో ఏర్పడిన నూతన కమిటీలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.జ్యోతిబాస్, ఎం.డేవిడ్‌లు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విఎంసి పరిధిలో ఆప్కాస్ పద్ధతిపై పని చేస్తున్న మునిసిపల్ కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు మంజూరు చేయాలని, పర్మినెంట్ చేయాలని, ఆదివారం ఫుల్‌డే సెలవు ప్రకటించాలని, కార్మికులకు ప్రమాద బీమా ప్రీమియం కార్పొరేషన్ చెల్లించాలని, ఇంజినీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీ స్కిల్డ్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఆప్కాస్ వర్తిస్తున్నకార్మికులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని, జనరల్ ఫండ్స్ నుంచి కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని, విఎంసిలో పని చేస్తున్న 250 మంది క్లాప్ ఆటో డ్రైవర్లకు జిఒ నెంబర్ 7 ప్రకారం వేతనం రూ.18,500కు పెంచాలని తదితర తీర్మానాలను మహాసభ ఆమోదించినట్లు కాశీనాథ్ తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ జ్యోతిబాస్, ఎం డేవిడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు టి ప్రవీణ్, ధనికొండ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు టి.తిరుపతమ్మ, కార్యదర్శులు వి.సాంబులు, శీలం దాసు, టి.బుజ్జి పాల్గొన్నారు.